తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
02 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

# కాంగ్రెస్ ప్రభుత్వమే.. పేదల ప్రభుత్వం

## మందుల సామేలు శాసనసభ్యులు



**తుంగతుర్తి ఆగస్టు 1,(జనం సాక్షి):** రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతూ ప్రతి గ్రామంలోని అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం రూ .20 లక్షలు, అంగన్వాడి భవనం రూ.12 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న భవనాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ...గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాల్లో నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనులు పనులు పారదర్శకంగా, నాణ్యతతో చేయాలన్నదే నా స్పష్టమైన ఆదేశం అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ తీసుకెళ్లే బాధ్యతను నేను గౌరవంగా తీసుకుంటున్నన్నారు. ప్రజల సహకారం కీలకం అని అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం అన్నారు.మీ ఆశీర్వాదం, మీ సహకారమే నాకు బలంగా నిలుస్తుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలో మునుపేన్నడూ లేని విదంగా తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని,కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపించడం లేదని ఎద్దేవ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఒక్కో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, సంక్షేమ పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు.గ్రామంలోని అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తానన్నారు. మండల వ్యాప్తంగా తర్వలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్,సిడిపిఓ శ్రీజ,పంచాయతీరాజ్ డిఈ లింగా నాయక్, ఏఈ మహేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం వెంకన్న, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద బోయిన అజయ్, కలకోట్ల మల్లేష్,దాసరి శ్రీను, కొండ రాజు, వీరబోయిన గంగరాజు, రాములు నాయక్,మంగళపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఆర్టీసీ కార్మికులకు ప్రగతి చక్ర పురస్కారాలు



జనంసాక్షి @ దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన 15 మంది ఉద్యోగులు ప్రగతి చక్ర అవార్డులు సాధించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం నల్గొండ ఆర్ఎం కార్యాలయంలో ఆర్ఎం జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజియన్ పరి ధిలోని ఉత్తమ ఉద్యోగులు 28 మందికి ప్రగతి చక్ర అవార్డులు అందజేశారు. ఇందులో దేవరకొండ డిపోకు చెందిన 15 మంది ఉద్యోగులు అవార్డులు సొంతం చేసుకోవడం డిపోకు గర్వకారణం అన్నారు.

## భూ వివాదమై పత్తి పంట ధ్వంసం

### నిందితుడికి దేహశుద్ధిచేసిన గ్రామస్తులు

**కారేపల్లి, అగష్టు01(జనంసాక్షి) :** కారేపల్లి మండలంలో గోవింద్ తండాలో భూమి వివాదమై పత్తిపంటను ధ్వంసం చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం గోవింద్తండా కు చెందిన బర్మావత్ భద్రు, బర్మావత్ రాందాస్ లు వరసకు సోదరులు 1998 సంవత్సరంలో బర్మావత్ భద్రు తనకు ఉన్న రెండు ఎకరాలలో కుటుంబ అవసరాలకు ఒక ఎకరాన్ని బర్మావత్ రాందాస్ కు అమ్మినాడు. దానికి సంబంధించి సాదా బైనామా సందర్భంగా పట్టా చేయించుకోవాటానికి లింక్ డ్యాకుమెంట్ కావాలని భద్రును రాందాస్ కోరటంతో భద్రు తాను గతంలో 2 ఎకరాలు కొనుగోలు చేసిన లింక్ డాక్యుమెంట్ను ఇచ్చాడు. ఇదే అదనుగా చేసుకున్న రాందాస్ ఆ లింక్ డాక్యుమెంట్తో తాను కొనుగోలు చేసిన ఎకరంతో పాటు భద్రు కు చెందిన ఎకరం భూమి ని కూడా తన పేరుపై పట్టాచేయించుకొని రైతు బంధు పొందు తున్నాడు. ఈ క్రమంలో బర్మావత్ భద్రు సాగుచేస్తున్న భూమి పై హక్కు తనకే ఉందని ఎవరులేని సమయంలో గురువారం రాత్రి పత్తి పంటను ట్రాక్టర్తో ధ్వంసం చేసి పరారైనాడు. బాధితుడు బర్మావత్ భద్రు పిర్యాదు మేరకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపిలు ధ్వంసం చేసిన పంటను పరిశీలించారు. నిందితుడైన రాందాస్ తనపై గ్రామస్తులు దాడి చేస్తారనే భయంతో పోలీసు స్టేషన్ లో తలదాచు కున్నాడు. దీనిపై అగ్రహం చెందిన గ్రామస్తులు పోలీసు చేరుకోని భద్రును బయటకు రప్పించి దాడికి ప్రయత్నంచగా సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై గోపీలు అడ్డుకోని గ్రామస్తులు హెచ్చరించి పంపించి వేసారు. దీనికి సంబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 2.8 కోట్లతో నిర్మించిన నూతన సబ్ స్టేషన్ ప్రారంభం
- ముత్యాల బ్రాంచ్ కాల్వకు నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే పద్మావతి

**మునగాల, ఆగస్టు 1 (జనంసాక్షి):** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో 2.80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సబ్ స్టేషన్ ను శుక్రవారం అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణంతో సబ్ స్టేషన్ పరిధిలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ లభిస్తుందని అన్నారు. అనంతరం గ్రామంలోని పార్వతి సమేత రామలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని సాగర్ హెడ్ రెగ్యులేటర్ వద్ద ముత్యాల బ్రాంచ్ కాల్వకు నీటిని విడుదల చేశారు.. అనంతరం మునగాలలో గంధం సైదులు ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, విద్యుత్ ఎస్.ఈ. ఫ్రాంక్లిన్, డి.ఈ. నాయుడు, డి.ఈ.ఈ. వెంకట కృష్ణయ్య, ఏఈ వికాస్, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాసా రావు, ఉప్పల జానకి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు..



## మహిళా ఉద్యోగుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

- మహిళా వేధింపులపై డయల్ 100, షీ టీమ్ 8712686056కు ఫిర్యాదు చేయాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** పని ప్రదేశంలో, ఉద్యోగం చేసే చోట మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.పని చేసే చోట మహిళలకు భద్రత, భరోసా కల్పించడం అందరి బాధ్యత అన్నారు.మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని,వారి ఎదుగుదలగు తోడ్పాటు ఇవ్వాలన్నారు.మహిళా సాధికారిత సమాజానికి మంచిదని, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు.కాలం, సమయం లెక్కచేయక పని చేస్తున్నారని అన్నారు.కుటుంబాన్ని, పిల్లలను సరిదిద్దడంలో తల్లిగా మహిళలు తమ బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నారని, అలాంటి మహిళలు సమాజంలో ఏదో రకంగా వేధింపులకు గురవుతూనే ఉన్నారని పేర్కొన్నారు.పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, మార్కెట్లు,సంస్థలు, ఫ్యాక్టరీలు, కూలీ ప్రదేశాలు ఇలా ఎక్కడైనా మహిళలు పని చేసే చోట మహిళలను వేధించిన, ఇబ్బందులకు గురి చేసిన, అపహస్యం చేసినా, కించపరిచినా చట్టపరంగా చర్యలు ఉంటాయని అన్నారు. వేధింపులకు సంబంధించి డయల్ 100 కు, జిల్లా షీ టీమ్ పోలీస్ 8712686056 నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు.



# కామ్రేడ్ పిట్టల శ్రీనివాస్ ఆశయాలను సాధిద్దాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

**రామన్నపేట, ఆగస్టు 1 (జనంసాక్షి):**
రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో పిట్టల శ్రీనివాస్ వన్నెతగ్గని పాత్ర వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం సుభాష్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ నాయకుడిగా ఎదిగి మండలంలో సిపిఎం చేసే అనేక ప్రజా పోరాటాల్లో ముందుండి నడిచాడని అన్నారు. క్రమశిక్షణ, కార్యదీక్షతో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా చివరిదాకా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. టైలర్ వృత్తి చేస్తూ టైలర్ల సమస్యపై అనేక కార్యక్రమాలు నిర్వహించి వ్యవసాయ కార్మికులు,మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాడన్నారు. పిట్టల శ్రీనివాస్ లేని లోటు ప్రజాతంత్ర్య పోరాటాల్లో కనబడుతుందని తన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు కంకణబద్ధులై కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కందుల హనుమంతు, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్,గొరిగె సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్,ఎండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, పల్లె సత్యం,పులి బిక్షం, గొరిగె మల్లేష్,మెట్టు శ్రవణ్, శానగొండ రాము,రసాల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్, కుటుంబ సభ్యులు పిట్టల పద్మ మల్లేశం,దేవసరి శ్వేత రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఎంకెఆర్ డిగ్రీ కళాశాల అటానమస్ (సిఓఈ) గా జి. లింగారెడ్డి నియమాకం



దేవరకొండ పట్టణంలోని ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ (సి ఓ ఈ)గా (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్) జి లింగారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి ఆయనకు (సిఓఈ) గా నియామక పత్రాన్ని అందజేశారు. కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ గా సి.లింగయ్య కు బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి కోటయ్య , ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె.పృథు, డాVi.మకట్లాల్ డాఎం. ప్రభాకర్, డాకె .రేణుక, ఎస్ కే. ఆరీఫా తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

జనం సాక్షి @ దేవరకొండ

### నానో యూరియాతో మొక్కకు నూరుశాతం పోషకాలు

**కారేపల్లి, అగష్టు01(జనంసాక్షి) :**
యూరియాకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడకంతో వృద్దాశాతం చాలాతక్కువ అని నూరుశాకం పోషకాలు అందుతాయని కారేపల్లి ఏవో బట్టు అశోక్కుమార్ అన్నారు. శుక్రవారం కారేపల్లి పరిధిలోని పేర్ని వెంకటేశ్వర్లు పత్తి పంటలో నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ నానో టెక్నాలజీ వినియోగించటం ద్వారా మొక్కలకు ఆకులలోని పత్ర హరితాల ద్వారా పోషకాలు అందించటం జరుగుతుందన్నారు. యూరియాను భూమిలో వేయటం ద్వారా 50 శాతం నత్రజనిగాలిలో కలుస్తుందన్నారు. నానో యూరియాతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పలం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎస్కె.మున్ని, రైతులు తలారి చంద్రప్రకాష్, తుమ్మలపల్లి కోటేశ్వరరావు, బానోత్ రాములు, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో

# భూ పోరాటాలకు సిద్ధం కావాలి

## సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపు



**భువనగిరి, ఆగష్టు 1(జనంసాక్షి)**
భూమికోసం, భుక్తి కోసం, పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా బక్క చిక్కిన పేదలను ఒక్కటి చేసి వారి చేత బంధుకూలు పట్టించి సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నడిచిన పోరాట యోధుడు, వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన భూ పోరాటాల దిక్సూచి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి స్ఫూర్తితో పేదలు, వ్యవసాయ కూలీలు మరోసారి భూ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పిలుపునిచ్చినారు. సుందరయ్య భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. అనంతరం " భూ భారతి – భూ సమస్యలను పరిష్కరిస్తుందా " అనే అంశంపై చర్చా వేదిక కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు వెట్టి చాకిరికి, దోపిడికి, బానిస విధానానికి ఆత్మగౌరవ పోరాటాలు, భూమి బుక్తి విముక్తి పోరాటాలు నిర్వహిస్తే ప్రజలు నేటి వరకు స్వేచ్ఛగా జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ దేశంలో అధికారంలో చేపట్టిన బిజెపి గత పది సంవత్సరాల్లో అనేక చట్టాలను మారుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ స్ఫూర్తినే దెబ్బతీయాలనె కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. భారత దేశాన్ని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూడా పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దళారుల రక్షణ కోసం, కార్పొరేట్ శక్తులకు, భూస్వాములకు తిరిగి భూములను అప్పజెప్పడానికి ధరణి అనే చట్టాన్ని తెచ్చి రైతులను, పేదలను ఇబ్బందుల పాలు చేశారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల అనేకమంది పేదలు నూతన పాసుబుక్కులు రాక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కూడా దూరమయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంలో ఉన్న కొన్ని లోపాలను సరిచేసి చట్టాన్ని అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం కూడా ఎత్తివేయాలని అన్నారు. ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో ఆ భూములన్నిటిని సర్వే చేసి ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ 120 గజాల చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని, రెండు ఎకరాలు చొప్పున సాగు భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. నాడు కృష్ణమూర్తి గారు కూలీల, రైతుల కార్మికుల సమస్యలపై పోరాడి అన్ని వర్గాల ప్రజా నాయకుడిగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని వారి స్ఫూర్తిని కొనసాగించడానికి ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని వారు సూచించారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్యలు మాట్లాడుతూ దళారుల రక్షణ కోసం తెచ్చిన ధరణి చట్టాన్ని రద్దుచేసి భూ భారతి చట్టాన్ని తేవడాన్ని స్వాగతిస్తున్నామని కానీ గత ప్రభుత్వం అనుసరించిన విధంగా ఈ ప్రభుత్వము తమ విధానాలను అమలు చేయొద్దని సూచించారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా భూమి లేని పేదలను గుర్తించి వారందరికీ ప్రభుత్వ భూములను పంచాలని అన్నారు. ప్రజల చేతికి భూమి వస్తేనే దరిద్రం పోతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని, ప్రజల జీవన విధానంలో మార్పు వస్తుందని వారు తెలియజేసారు. దేశంలో నరరూప రాక్షసుడైన మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 500 ఆదివాసి గూడాల్లో ఐదు లక్షల ఎకరాల పైగా భూమి రక్షణ కోసం ఉద్యమాలు జరుగుతున్నాయని అన్నారు. ఆనాడు కామ్రేడ్ కృష్ణమూర్తి లాంటి వాళ్లు అనేకమంది ప్రజల పక్షాన పోరాడి హక్కులను చట్టాలను సాధించుకున్నారని అన్నారు. ఈనాటి పాలకులు ఆ చట్టాలను, హక్కులను కాలరాయడానికి కపట నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐలు జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య పాల్గొని మాట్లాడగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ , ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య , కొండపురం యాదగిరి, నాయకులు కొండపురం పౌల్, మూడుగుల బాలరాజు, ఉప్పలయ్య , బండారి ప్రభాకర్, రాంబాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి ని కలిసి శాలువాతో సత్కరించిన జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ , మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్



**భువనగిరి, ఆగష్టు 1(జనంసాక్షి ):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ జి వరంగల్ వెళుతున్న సందర్భంగా మార్గం మధ్యలో హెూటల్ వివేరా వద్ద వారిని మర్యాదపూర్వకంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ జి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పనితీరు స్థానిక ఎన్నికల తయారీ అభ్యర్థుల ఎన్నిక ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అని అలాగే పార్లమెంట్లో రాహుల్ గాంధీ దేశం వ్యతిరేకంగా మాట్లాడేది ఆపరేషన్ సింధూర్ చర్చపై కాంగ్రెస్ పార్టీ సభ్యుల వ్యతిరేకతను వారి నిజస్వరూపాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద ప్రజల ఇల్లు కూల్చారని చెరువులో అక్రమంగా నిర్మించినటువంటి ఓవైసీ కాలేజీని పాత బస్తీలో నాళాలకు రోడ్డుకు అడ్డంగా నిర్మించినా కూడా హైడ్రా చర్యలు తీసుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ఒక వర్గానికి కొమ్ముకాసే విధంగా ప్రభుత్వ పనితీరు సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ , పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ , పట్నం శ్రీనివాస్ గారు,జైనపల్లీ శ్యాంసుందర్ రెడ్డి , సూర్వీ శ్రీనివాస్ గౌడ్ , ఏలె చంద్రశేఖర్ గారు, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి , యాది రెడ్డి , చీరిక సురేష్ రెడ్డి,రత్నపురం శ్రీశైలం, %ఎస% మహమ్మద్, మేడి కోటేష్, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, మంగు నరసింహారావు, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, కొల్లోజు సతీష్, కొలిచేలిమ మల్లికార్జున్, ఆకుతోట రామకృష్ణ, ఎదుగని సంతోష్, తుమ్మల నాగేష్, రాజు చారి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

- అంబేద్కర్ అభయా హస్తం పథకంతో ప్రతి దళితుడికి 12 లక్షలు ఇవ్వాలి..
- డప్పు, చెప్పులు కుట్టుకునే మాదిగలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి..
- ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింతాబాబు మాదిగ..



**కోదాడ, ఆగస్టు 1(జనంసాక్షి):** ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింత బాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కోదాడ పట్టణంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంబేద్కర్ అభయహస్తం పథకంతో ప్రతి మాదిగకు 12 లక్షల రూపాయలు ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా డప్పు, చెప్పు కుట్టుకునే మాదిగలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వడంతోపాటు లెదర్ పార్కులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, కార్యదర్శి బొల్లెపోగు స్వామి, పిడమర్తి బాబురావు, సోమపొంగు శ్రీను, చింతా రాము తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వానమహోత్సవం వనమహోత్సవం

ఆగస్టు 1,(జనం సాక్షి): ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలి గండుగులపల్లిలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొన్నారు. అశ్వారావుపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు ఒక్క మొక్క నాటి సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచితే పచ్చదనం పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలని వాతావరణ మార్పులు ఎదుర్కొనాలంటే ప్రకృతిని సంరక్షించాల్సిన అవసరం మనందరి మీద ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అటవీ శాఖ మరియు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

## వైద్య అధికారి డాక్టర్ జి రామకృష్ణ

**కనగల్లు, ఆగస్టు 1(జనం సాక్షి)** సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించేలా ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని మండల వైద్య అధికారి డాక్టర్ జి రామకృష్ణ సూచించారు. శుక్రవారం కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో ముఖ్యంగా మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, డెంగిలాంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు తమ పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించేలా ఆశా వర్కర్లు చూడాలన్నారు. ప్రజలు సమీప ప్రాంతాలలోని ఆరోగ్య ఉప కేంద్రాల కెళ్ళి ఎప్పటికప్పుడు ఏఎన్ఎం ల ద్వారా వైద్య పరీక్షలను నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఈమధ్య వర్షాలు పడి ఇండ్ల చుట్టూ చెట్లు విపరీతంగా పెరగడం, ఇండ్ల ముందు ఉండే గుంతలలో నీరు చేరి నిల్వ ఉండడం, మురికి కాల్వలలో నీరు పేరుకుపై దోమలు వాలి శరీరంపై కుట్టితే జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రమణారెడ్డి, సిబ్బంది షాఫుద్దీన్, శేషా దేవి, వెంకటేశం, పద్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కూలీలతో చేతులు కలిపి నాటు వేసిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, ఆగస్టు 1(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొంటూ పొలం బాట పట్టారు. ముందుగా గోలియాతండ గ్రామపంచాయతీ, 7 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై ఆయన చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బోడ నిరోషా, మంగీలాల్ నాయక్ ఘనంగా సన్మానించారు. అనంతరం బేతంపూడి రెవెన్యూ లో వరి నాట్లు ప్రారంభిస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారితో చేతులు కలిపి వరి నారు పీకి, వారి వరుసలో ఒంగొని నాటు వేశారు. ముందుగా ఆ పొలం రైతుతో సంభాషించి ట్రాక్టర్ తో పొలం లో దమ్ము చేశారు. అనంతరం కూలీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. దీంతో అక్కడ కూలీలు ఎంతో ఆనంద పడుతూ ఎమ్మెల్యేతో మాట మంచి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి, సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై శ్రీకాంత్, బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, భూక్యా దేవా నాయక్, నల్ల మాస్ రాజన్న, ఇస్లావత్ రెడ్డి నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగి లాల్ నాయక్, గద్దం మధు రెడ్డి, మోకాళ్ళ పోషాలు, కార్యదర్శి వి. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రావణమాస మహోత్సవాలు..!





దేవరకొండ, ఆగష్టు 01(జనం సాక్షి) దేవరకొండ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్తమార్కండేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో శ్రీ భవాని మృత్యుంజయేశ్వర దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకలు, ఒడిబియ్యం మరియు మహిళలచే వరలక్ష్మి వ్రతలు, కుంకుమార్చన పూజ కార్యక్రమంలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక వసతులు కల్పించారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని,మహా ప్రసాదం స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు పొంది అమ్మ కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కార్యదర్శి మాస్న మణిదీప్, కోశాధికారి చెరుపల్లి ఎల్లయ్య, చిలువేరు చంద్రమౌళి, మాకం చంద్రమౌళి, చిలుకూరి వెంకటేశ్వర్లు, పెండ్కర్ నాగేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ

దేవరకొండ, ఆగస్టు 1(జనం సాక్షి) దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిను స్థానిక ఆర్డిఓ ఎస్ రమణ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల పనితీరు, అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్, అంబులెన్స్ సేవలను అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, టెస్టులు ఇతర ల్యాబ్ పరికరాలు, యంత్రాల పనితీరును తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని వార్డులను తిరిగి రోగులు, ఇన్ పేషంట్లతో మాట్లాడి వారి కేస్ షీట్లు, రిపోర్టులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలతో పాటు వైద్యులు, సిబ్బంది సమయపాలన, డైట్ ఇతర సేవలను అడిగి వాకబు చేశారు. అదేవిధంగా ఓ పి, ఇన్ పేషెంట్స్, కేస్ షీట్లు కూడా పరిశీలించారు. ఆర్డిఓ తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. రవి ప్రకాష్, వైద్యులు , ఇతర సిబ్బంది ఉన్నారు.

జనంసాక్షి



## సీజనల్ వ్యాధులు రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టండి

**చంద్రుగొండ, ఆగస్టు 1 (జనంసాక్షి):**
ఆరోగ్య విభాగం డైరెక్టర్ డా. శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, ఔషధ నిల్వలు, డెలివరీల సంఖ్య, ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్లపై సమాచారం సేకరించారు. అలాగే ఓపి రిజిస్టర్, ల్యాబ్ రిజిస్ట్రేషన్లు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పో మలేరియా డా. స్పందన, పో టిబి పుల్లారెడ్డి, వైద్యులు డా. తనుజా, వెంకట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రధాన కార్యాలయ సిబ్బంది అందరూ సమావేశంలో పాల్గొన్నారు.

## నేడుఎమ్మెల్యే జారే చంద్రుగొండ పర్యటన

**చంద్రుగొండ, ఆగస్టు 1(జనంసాక్షి ):**



నేడు చంద్రగుండ మండలంలో అశ్వరావు పేట శాసనసభ్యులు జారి ఆదినారాయణ పర్యటన ఉన్నారని అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్ తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా చంద్రుగొండ రాయికంపాడు గానుగుపాడు గ్రామాలలో పర్యటించి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తారని తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్

### మణుగూరు మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన సౌరబ్ శర్మ









**మణుగూరు, ఆగస్టు 01 (జనంసాక్షి):**
మణుగూరు మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సౌరబ్ శర్మ పలు గ్రామాలు సందర్శించారు. శుక్రవారం మణుగూరు మండలంలోని పంచాయతీ కార్యాలయం అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు సంబంధిత అధికారులతో పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, 2018 కింద మండల పరిషత్ విధులకు అనుగుణంగా ఈ సందర్శన జరిగింది. ముత్యాలమ్మ నగర్‌లో అవెన్యూ ప్లాంటేషన్ సైట్‌ను సందర్శించి, ఎంజిఎన్ఆర్ ఈజిఏ కూలీలతో పని పరిస్థితులు, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. కట్టు మల్లారంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, నర్సరీని సందర్శించి, గుడ్ గవర్నెన్స్ అంశాలైన రికార్డులు, ఈ-గవర్నెన్స్, పారదర్శకతను సమీక్షించారు. తిర్లాపురంలో మునగ ప్లాంటేషన్, పౌల్ట్రీ ఫామ్, అంగన్‌వాడీ కేంద్రాలలో అందిస్తున్న పోషక ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే శౌచలయాలు సౌకర్యాలను పరిశీలించి, పరిశుభ్రత, నిర్వహణ వివరాలను అడిగారు. రామనుజవరం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. మునగ సాంప్లింగ్ ల నాటడంలో స్వయంగా పాల్గొన్నారు. మునగ సాంప్లింగ్ ప్లాంటేషన్, పశువుల షెడ్‌ను సందర్శించి, పశు సంవర్ధకం, ప్లాంటేషన్ పురోగతిని తెలుసుకున్నారు. సాంబాయి గూడెంలో వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, అంగన్‌వాడీ సెంటర్, హెల్త్ సబ్-సెంటర్, కమ్యూనిటీ సోక్ పిట్‌ను సందర్శించి, నీటి సంరక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రతను సమీక్షించారు. మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, స్వయం సహాయక బృందాల సభ్యులు, స్కూల్, అంగన్‌వాడీ సిబ్బందితో చర్చించారు. రికార్డులు, రిజిస్టర్లు, ఫోటో డాక్యుమెంటేషన్‌ను సమీక్షించి, పథకాల పురోగతి, సైట్‌ల స్థితిని పరిశీలించారు. మంచి పాలన, పారదర్శకత, సమాజ పాల్గొనడంపై దృష్టి సారించారు. మండల పరిషత్ అధికారి సమన్వయంతో, లైన్ డిపార్ట్‌మెంట్‌ల సహకారంతో ఈ సందర్శన విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ ,ఎంపీడీవో తేల్లూరి శ్రీనివాసరావు ఎంఈఓ స్వర్ణ జ్యోతి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు సిడిపిఓ జయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులు స్వయం సహాయక సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలతో తప్పించుకునే ప్రయత్నం

**వృద్ధులను వెంటాడుతున్న కన్న కొడుకు..**
**ఇల్లు కూల్చాలని విశ్వప్రయత్నాలు.. మద్దతుగా నిలిచిన విలేకరులపై తప్పుడు పిర్యాదులు..**
**కొడుకు వేదింపులు తాళలేక ఆర్డీఓకు ఫిర్యాదు..**
**హాజరుకావాలని కొడుకుకి నోటీసులు జారీ చేసిన ఆర్డివో..**
**మర్రిగూడ పోలీస్ స్టేషన్ లో విలేకరులపై ఫిర్యాదు, జిల్లా అధికారులకు సైతం తప్పుడు సమాచారం..**



**మర్రిగూడ, ఆగస్టు1(జనంసాక్షి)**
కన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన సొంత కొడుకు, కాలయముడై వృద్ధ్యాపంలో వారిని వెంటాడుతున్నాడు. కొద్ది రోజులు భూమి గురించి వేధించిన అతను, ప్రస్తుతం వృద్ధులు నివాసముంటున్న ఇల్లుని కూల్చాలని, విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. నోటీసుల మీద నోటీసులతో, ముసలి దంపతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. తాము చేసిన తప్పేంటని, కూర్చొని మాట్లాడుకుంటే తీరే సమస్యను, కోర్టుకు ఈడ్చడం ఎంతవరకు సమంజసని స్థానికులు అంటున్నారు.

**అసలు సమస్య ఇందుకేనా..**
వృద్ధదంపతులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మర్రిగూడ మండలం, వట్టిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మలిగిరెడ్డి మాధవరెడ్డి సుశీలమ్మ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడపిల్ల సంతానం కలరు. వారికి ఉన్న 14 ఎకరాల భూమిలో మూడు ఎకరాల భూమిని కూతురికి ఇవ్వగా, మరో 11 ఎకరాలు మిగిలి ఉన్నది. ఇందులో మాధవరెడ్డి చేసిన సంసార ఆర్థిక రుణ బాధలకై రెండు ఎకరాల భూమిని అమ్ముతానని ఇద్దరి కొడుకులకు చెప్పగా, పెద్ద కొడుకు శ్రీనివాస్ దానికి అంగీకరించకపోవడంతో, చిన్న కొడుకు గోవర్ధన్ రెడ్డి తండ్రి బాధలు చూడలేక భూమి అమ్మకానికి అంగీకరిస్తాడు. మాధవరెడ్డి ఆరోగ్య దృశ్య, చేసిన అప్పుల దృశ్య భూమి అమ్మగా వచ్చిన డబ్బులను సర్దుబాటు చేస్తాడు. ఈ క్రమంలో చిన్న కొడుకు అయిన గోవర్ధన్ రెడ్డికి కొంత నగదు మాధవరెడ్డి ఇచ్చాడన్న అనుమానంతో, పగ పెంచుకున్న పెద్ద కొడుకు శ్రీనివాస్ రెడ్డి కయ్యానికి దిగుతాడు. ముందుగా భూమిపై కోర్టులో కేసు వేసి వృద్ధులను కోర్టుకీడుస్తాడు. కోర్టు నుండి సానుకూలత లేక పోవడంతో, మాధవ రెడ్డి దంపతులు ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇల్లు అక్రమంగా కట్టుకున్నాడని, అట్టి కట్టడానికి ఎటువంటి అనుమతులు లేవంటూ, పలు దఫాలుగా ఏదో ఒక కారణం చెబుతూ, అధికారులకు ఫిర్యాదు చేస్తూ, వృద్ధులను భయాందోళనకు గురిచేస్తాడు.

**అది అక్రమం అనేది ఎంతవరకు నిజం**
నిజానికి 1991లో మలిగిరెడ్డి మాధవరెడ్డి 12 గుంటల భూమిని, ఇల్లు కట్టుకోవడానికి బాండ్ పేపర్ ద్వారా కొనుగోలు చేస్తాడు. అనంతరం అట్టి భూమిని ఇద్దరి కొడుకులకు ఆరు గుంటల చొప్పున రిజిస్ట్రేషన్ చేస్తాడు. రిజిస్ట్రేషన్ చేయు సమయంలో, రెండు వాటాలకు ఎటువంటి హద్దులు పెట్టలేదు. ఇది ఆసరాగా చేసుకున్న శ్రీనివాస్ రెడ్డి, నాకున్న ఆరు గుంటలలోనే మాధవ రెడ్డి అనే వ్యక్తి ఇల్లు కట్టాడని, ఇట్టి కట్టడం అక్రమం వెంటనే కూల్చివేయాలంటూ, నోటీసులు పంపి వేధింపు చర్యలకు పాలుపడుతాడు. శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు విచారణ చేయగా, స్థానికుల వాంగ్మూలం విన్న అధికారులు, ఇట్టి ఇల్లు మలిగిరెడ్డి మాధవరెడ్డిదే అంటూ నిర్ధారణ చేస్తారు. అధికారులతో పని కాదంటూ, కోర్టును ఆశ్రయించిన శ్రీనివాస్ రెడ్డి, మళ్లీ వృద్ధులకు నోటీసులు పంపుతూ భయాందోళనలకు గురిచేస్తాడు.

**చండూరు ఆర్డీవో కు ఫిర్యాదు**
తమ కొడుకు మమ్మల్ని మానసికంగా వేధిస్తున్నాడని, తాము నివసిస్తున్న ఇల్లును కూల్చాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని, అందువల్ల మనశ్శాంతిగా బ్రతకలేక పోతున్నామని, పోషణ లేక ఇబ్బంది పడుతున్నామని మలిగిరెడ్డి మాధవరెడ్డి దంపతులు చండూరు ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఆర్డీవో శ్రీదేవి ఆగస్టు 6న 11 గంటలకు, ఆర్డీవో కార్యాలయానికి హాజరు కావాలని శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు జారీచేశారు.

**మర్రిగూడ పోలీస్ స్టేషన్ లో విలేకరులపై ఫిర్యాదు..**
తనపై తప్పుడు కథనాలు రాశారని, తన పరువుకు భంగం కలిగిందంటూ, మలిగిరెడ్డి శ్రీనివాసరెడ్డి మర్రిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి, పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన రిసిప్ట్ పట్టుకొని నానా హంగామా చేస్తాడు. కొంతమంది స్థానిక విలేకరులకు, వాట్స్అప్ ద్వారా తాను ఫిర్యాదు చేశానని, వార్త రాయాలంటూ చెప్పుకొచ్చాడు. తన వృద్ధ తల్లిదండ్రులను బాధపెడుతున్నానని, ఏమాత్రం మనసు కరగని శ్రీనివాస్ రెడ్డి, విలేకరులపై కేసులు పెట్టడం కొత్తేమీ కాదు అంటున్నారు మండల ప్రజలు. ఈయన మాదిరి ఊరికో ఇద్దరు తయారవుతే, పిల్లల కన్న తల్లిదండ్రుల భవితవ్యం ప్రశ్నార్థకమే అంటున్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ రెడ్డి జిల్లాస్థాయి ఉన్నత అధికారులను సైతం తప్పుత్రోవ పట్టిస్తున్నాడని తెలుస్తుంది. ఇలాంటి దుర్చర్యను అడ్డుకునే బాధ్యతగల, జర్నలిజంలో ఉన్నాము కనుకే, వృద్ధుల మనోవేదనను అధికారుల దృష్టికి వెళ్లేలా జనంసాక్షి పత్రికలో ప్రచురితం చేసాము. మేము రాసిన వృద్ధుల కథనం, శ్రీనివాస్ రెడ్డి వర్గానికి నచ్చకపోయినప్పటికీ, వృద్ధులకు న్యాయం జరిగేలా, కొడుకు హింసాత్మకమైన చర్యలు ఆగేలా, అధికారుల దృష్టికి తాము తీసుకువెళ్లినందుకు జనంసాక్షి విలేఖరిగా గర్వపడుతున్నాను. విషయ పరిజ్ఞానం లేని వ్యక్తుల మాటలకు వెనకడుగు వేసేది లేదు. వృద్ధ దంపతులకు న్యాయం జరిగే వరకూ వెన్నంటే ఉంటాము.



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### నడ్డి బాలరాజ్ యాదవ్

**చింతపల్లి, ఆగస్టు 01(జనంసాక్షి)**
దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ నియోజకవర్గం గోపాలమిత్రుల మైత్రిల సూపర్ వైజర్ నడ్డి బాలరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి అని ఆయన అన్నారు. సాయిబాబా దేవాలయంలో ఉన్న గోశాలను సందర్శించి గోశాలలో ఉన్నటువంటి పశువులకి వాటి దూడలకి సకాలంలో డివైర్మింగ్ చేసి మరింత గోశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అర్చకుడితో నడ్డి బాలరాజ్ యాదవ్ ను శాలువాతో సాయిబాబా చిత్రపటంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్మపల్లి క్లస్టర్ మైత్రి ఆరెకంటి మురళి వింజమూరు గ్రామం క్లస్టర్ జర్పుల కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు..

## వరి పొలాలను పరిశీలించిన
# వ్యవసాయ అధికారులు

### ఎరువుల షాపులు తనిఖీ





**టేకులపల్లి, ఆగస్టు 1(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలో జిల్లా, మండల వ్యవసాయ అధికారులు శుక్రవారం వరి క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా ఎరువులు షాపులను తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు, డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ బి. సరిత, మండల వ్యవసాయ అధికారిని నీరుడు అన్నపూర్ణ టేకులపల్లి లోని ఏ కాలనీ కి చెందిన బానోతు సుధాకర్ వరి క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించారు. వరిలో అజోల్లా ను వోదలడం జరిగినది. అజోల్లా వలన ఒక బస్తా యూరియా వాడకం తగ్గించు కోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. పంటలకు వేసే ఎరువులు, పురుగు మందులపై వాడాల్సిన తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, చీడపీడలపై అవగాహన కల్పించారు. అనంతరం కోయగూడెం, కొత్తండ గ్రామాల్లో ఎరువుల షాపులు తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, స్టాక్ బోర్డులు, ధరల పట్టికలను తప్పనిసరిగా ఉంచాలన్నారు. రైతులు అడిగిన మందులనే అందించాలని, ఇష్టం వచ్చిన మందులను అంటగట్టకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు భాగ్యశ్రీ, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి

### చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం

**చండూరు, ఆగష్టు 1 ( జనంసాక్షి ) :**
ఆర్థికంగా ఉన్న వారు నిరుపేదలను ఆదుకోవాలని చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి నెలలో ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం లో భాగంగా శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు 20 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం హాజరై మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. డాక్టర్ కోడి శ్రీనివాసులు ను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఆర్థికంగా ఉన్న మరికొంత మంది ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.



# 5న కొత్తగూడెంలో జరిగే యుయస్పిసి ధర్నాను జయప్రదం చేయండి

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి, ఆగస్టు 1(జనంసాక్షి):**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుయస్పిసి)మూడు దశల పోరాట కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 5న కొత్తగూడెంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని శుక్రవారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం ప్రధానోపాధ్యాయులు డి.జగన్ ఆధ్వర్యంలో జరిగిన యూఎస్పిసి మూడు దశల పోరాట కార్యక్రమాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే జూలై 2023 నుండి పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతుల తోపాటు బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని,గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలును ప్రకటించాలని,గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని,డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని,జీవో నెంబర్ 25ను సవరించి,ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు,40 మంది పిల్లలు దాటితే ఐదు గురు టీచర్లు ఉండేలాగా పాఠశాలల ను బలోపేతం చేయాలని,పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లలో కనీసం రెండు ఇవ్వాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని,కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని,బేసిక్ పే ప్రకటించాలని,గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్టి లకు బేసిక్ పే ఇచ్చి రెగ్యులర్ చేయాలని, మోడల్ స్కూల్ టీచర్లకు 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని, కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యా యులకు రెమ్యునరేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆగస్టు 5న కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా గల చిల్డ్రన్స్ పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయు లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ శాఖ వ్యాయామ ఉపాధ్యా యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ వెంకటే శ్వర్లు, టిపిటిఎఫ్ టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి. సమ్మయ్య, ఉపాధ్యాయులు బి.వాల్యా, ఎ.కిషన్, కె.ఎర్రయ్య, ఎం.శ్రీనివాస రావు, డి.వీరన్న,బి .వీరన్న,టి. రామారావు, కె.భిక్షమయ్య, ఎం.రాంబాబు,ఈ జానయ్య పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంకు ఆగస్టు 1న బ్లాక్ డే నిరసన



**టేకులపల్లి, ఆగస్టు 1(జనంసాక్షి):**
ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని గత సంవత్సరం ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం చేసినటువంటి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ ఆగస్టు ఒకటో తారీఖున బ్లాక్ డే గా పరిగణిస్తూ టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు అదేవిధంగా ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 వల్ల మాల జాతిని నిర్వీర్యం చేసే కుట్రలను తక్షణం గవర్నమెంట్ విరమించుకోవాలని తక్షణమే నీటు నీటిలో ఉద్యోగ ప్రమోషను మెడికల్ సీట్లు ఇంజనీరింగ్లలో రోస్టర్ విధానాన్ని ఆపివేసి జీవో నెంబరు 99 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలు భవిష్యత్తు అంధకారంగా మారుతున్నా అని,ఎస్సీ త్రీ కేటగిరి రోస్టర్ పాయింట్లను తగ్గించాలని, ఏకపక్షంగా చేసిన మాలలు ఉనికి లేకుండా కుట్ర చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్ ఆలోచన చేయాలని నిరసన తెలిపారు. గత ప్రభుత్వంలో ఏజెన్సీలో రద్దయిన ఎంపీటీసీలు జడ్పిటిసిలను జనరల్ లో కలపడం వలన మండలానికి రెండు ఎంపీటీసీలు లేదా మూడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 జడ్పీటీసీలు జనరల్ లో కలపడం వలన ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని,దీన్ని పునర్ నిర్మించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు టేకులపల్లి మండల కమిటీ సులానగర్ గ్రామంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరిగిన వర్గీకరణకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపూడి సుందర్ పాల్, డాక్టర్ రాజు, తోడేటి యాకోబ్,మాలప్రోలు జయరాజు, ఉండేటి దేవరాజు, కొప్పుల శ్రీరాములు, గండమల్ల చెన్నయ్య, యువ గాయకులు చింతమల సందీప్ కుమార్, కందుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిసి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపిన ఐఎన్టియుసి మిత్రపక్షాలు



**బూర్గంపహాడ్ ఆగష్టు 01 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐ టీ సి పేపర్ బోర్డ్ కర్మాగారంలో గతంలో కొంతకాలం బదిలీ కార్మికులుగా పనిచేసి పర్మినెంట్ కార్మికుడైన తరువాత రిటైర్ అయిన కార్మికులకు గ్రాడ్యూటీ లెక్కించేటప్పుడు ఎంప్లాయి సర్వీసు మాత్రమే కాకుండా బదిలీ సర్వీస్ కూడా లెక్కించి ఇచ్చిన యాజమాన్యానికి ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు. యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల పోరాట ఫలితమే నేడు రిటైర్ అయిన బదిలీ కార్మికునికి బదిలీ సర్వీస్ ని కూడా పరిగణించి గ్రా డ్యూటీ లెక్కించి ఇవ్వటం జరిగిందని ఈ గ్రేట్యుటీ లెక్కింపు, నేడు ఒక్కరిద్దరితోనే కాకుండా 2005 నుండి నేటి వరకు బదిలీగా జాయిన్ అయి ఎంప్లాయ్ గా మారిన భవిష్యత్తులో మారబోతున్న వందల మంది కార్మికులకు లక్షల రూపాయల లాభం చేకూరుస్తుంద న్నారు. జూన్ లో రిటైర్ అయిన కార్మికునికి కేవలం ఎంప్లాయ్ సర్వీస్ మాత్రమే లెక్కించి చెక్కు రెడీ చేసిన యాజమాన్యంతో వాదించి ఆరోజు అది ఇవ్వకుండా అడ్డుకున్నామని, ఇది కార్మికుల విజయంగా భావిస్తున్నామన్నారు. ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఎల్లప్పుడూ కార్మిక పక్షాన నిలుస్తూ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతాయని మరోసారి రుజువైందన్నారు. అదేవిధంగా పెండింగ్ సమస్యలపై జరగబోవు 14వ వేతన ఒప్పందం ఒక మంచి వేతనం ఒప్పందం జరిగే విధంగా పోరాడుతామన్నారు. బదిలీ సర్వీస్ ని కూడా గ్రాడ్యూటీ గా లెక్కించి ఇచ్చిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## స్టాటిస్టిక్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, (జనంసాక్షి):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం లో డిగ్రీ విద్యార్థినులకు లిస్టాటిస్టిక్స్‌లి బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్ గా పనిచేయుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం .సునీత ఒక ప్రకటన లో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఆగస్టు 4 వ తేది సా. 4 గం ల లోగా కోదాడ క్రాస్ రోడ్ సమీపంలో గల ఎస్ బి సి ఇ విద్యాసంస్థల క్యాంపస్ లో ఉన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ ఎం సునీత తెలిపారు.స్క్రీనింగ్ టెస్ట్, డిమో ద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు డా. %ూ%. సునీత వైస్ ప్రిన్సిపల్ ను ఫోన్ నెం. 8096408154, 7995010677 లో సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.





## దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**కోదాడ, ఆగస్టు 1 (జనంసాక్షి):**
ఎర్రవరం బాల ఉగ్రనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి ఎర్రవరం గ్రామానికి చెందిన హేమంత్ జహ్నవి దంపతులు లక్ష రూపాయలను దేవాలయ చైర్మన్ నలజాల జగన్నాథమునకు విరాళంగా అందజేశారు. అమెరికాలో తన కుమార్తెకు బాల ఉగ్ర నరసింహ స్వామి ఆశీస్సులతో ఉద్యోగం లభించిన సందర్భంగా వారి మామ గారైన పోపూరి సుబ్బారావు మణి దంపతులతో కలిసి దేవాలయ నిర్మాణానికి విరాళంగా అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మా గ్రామంలోని బాలవగ్ర నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి నిర్మాణానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో నలజాల గోవర్ధన్ ,జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**గుండాల,ఆగస్టు1(జనం సాక్షి)**


ఆళ్లపల్లి మండల పరిధి అనంతోగు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యాం వద్ద శుక్రవారం చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సోమేశ్వర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గుండాల మండలం,మామకన్ను గ్రామానికి చెందిన కల్తీ ప్రవీణ్ ప్రకాష్ చేపల వేటకు వెళ్లి చెక్ డ్యాం లో ఉన్న నీళ్లలో వలవేసి,వల తీయడానికి నీళ్లలో దూకాడు. ఆ చేపల వలె తనకు యమ పాశమై చుట్టుకుని మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

## పులిగుండాల ఎకో టూరిజంలో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**ఏళ్ల తరబడి కటింగ్ అనుమతుల కోసం ఎదురుచూస్తున్న..**

**విఎస్ఎస్ ప్లాంటేషన్ల కటింగ్ కు అనుమతులు ఇవ్వాలి**



**పెనుబల్లి, ఆగస్ట్ 1(జనంసాక్షి)**
పెనుబల్లి మండలం లోని పర్యాటక ప్రాంతమైన పులి గుండాల ఎకో టూరిజం ప్రాజెక్టులో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు సరి యం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ పెనుబల్లి మండల పరిధిలో పులిగుండాల ప్రాంతం ఎకో టూరిజం పేరుతో అభివృద్ధి పరచడం సంతోషకరమని ఇదే క్రమంలో పులిగుండాల నుండి పల్లేల బావి గుట్ట వరకు ఏకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా అనేక పనులను అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారని,దీంట్లో సరిహద్దు గ్రామాలు పూర్తిగా గిరిజన గ్రామాలు ఉన్నాయని ఇప్పటికే ఉన్న అటవీ హక్కుల చట్టం,గిరిజన చట్టాలు అనుసరించి స్థానిక గిరిజన యువకు లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు, పులిగుండాల వద్ద కాటేజీల నిర్మాణాలు జరుగుతున్నాయని వాటి నిర్వహణ, క్యాంటీన్లు నిర్వహించుకోవడానికి చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికిఅవకాశం ఇవ్వాలని, వన సంరక్షణ సమితి పేరుతో వి ఎస్ ఎస్ కమిటీలు ఏర్పాటు చేశారని, వాటి ఆధ్వర్యంలో జామాయిల్ ప్లాంటేషన్లు వేశారని, అవి కటింగ్ కు వచ్చి అనేక సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పర్మిషన్లు ఇవ్వడం లేదని తక్షణం విఎస్ఎస్ ప్లాంటేషన్ల కటింగ్ కు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు,దీనిపై త్వరలో ఉన్నతాధికారులను గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలిసి సమస్యలను వివరిస్తామని ఆయన తెలిపారు.

## మధిరరైల్వేటేషన్ ను సందర్శించిన డిఆర్ఎం



**మధిర, ఆగస్టు 01 జనంసాక్షి:**
మధిర రైల్వే స్టేషన్ ను సౌత్ సెంట్రల్‌రైల్వే డిఆర్ఎం గోపాల్ కృష్ణ రైల్వే అధికారులతో కలిసి శుక్రవారం పరివేక్షించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిర రైల్వే స్టేషన్ ను సందర్శించడానికి వచ్చిన డిఆర్ఎమ్ ను రైల్వే ప్రయాణికుల సంఘం నాయకులు కలిసి పలు ఎక్స్ప్రెస్ రైలు రైల్వేస్టేషన్లో నిలుపుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఎర్రుపాలెం రైల్వే స్టేషన్లో శాతవాహన ఎక్స్ ప్రెస్ నిలుపుదల కోరుతూ ప్రయాణికుల సంఘం ఆధ్వర్యంలో డీ ఆర్ ఎం ఆర్.గోపాలకృష్ణన్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికుల సంఘం నాయకులు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , ఎఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిళ్ళ జంగయ్య మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**చందంపేట ఆగష్టు 01 (జనంసాక్షి):** చందంపేట మండలం పొలేపల్లి గ్రామ పంచాయతీ వర్కర్ నాగిళ్ళ జంగయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పొలేపల్లి గ్రామంలో జంగయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్,రమావత్ మోహన్ కృష్ణ,రమావత్ తులిసిరం,రమావత్ రమేష్,నాగిళ్ళమహేష్,పెద్దలు,అందుగుల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలి




**చందంపేట ఆగష్టు 01(జనం సాక్షి)**
నూనె రామస్వామి భవన నిర్మాణ కార్మికుల చందంపేట మండలం కమిటీ సమావేశం అందుగుల సైదులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో నిర్మాణ రంగాల్లో సుమారుగా ఏడు కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నారని ఏఐటి యుసి ఆధ్వర్యంలో పోరాడి సంక్షేమ బోర్డును తీసుకురావడం జరిగిందని సంక్షేమ బోర్డులో దళారీ వ్యవస్థను అరికట్టాలని పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించి కార్మికులకు పెళ్ళికానుక మ్యారేజ్ గిఫ్ట్ విడుదల చేయాలని అదేవిధంగా యాక్సిడెంట్ డెత్ 10 లక్షల కు పెంచాలని సాధారణ మరణానికి మూడు లక్షలు ఇవ్వాలని కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ల కనీస వసతులు ఏర్పాటు చేయాలని భవనిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలము మంజూరు చేయాలని వారి పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య ఇవ్వాలని 60 సంవత్సరాల నిండిన భవనిర్మాణ కార్మికులకు నెలకు పదివేల పించను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మొగిళ్ల వెంగలయ్య ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలముని మల్లయ్య కొమర సైదులు అందుగుల సైదులు మాతాంగి వెంకటయ్య మాడుగుల నరసింహ భయ్యా మల్లయ్య కొండల్ వెంకటేష్ బాణావత్ బిచ్చు కృష్ణయ్య కొండపల్లి వెంకటయ్య ఎల్లయ్య ఆర్య లక్ష్మయ్య శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు సమావేశ అనంతరం మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షునిగా అందుగుల సైదులు కార్యదర్శిగా మాతంగి వెంకటయ్య 15 మంది మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

## నేడుటవర్ లైన్ల మార్పిడి మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల

**కల్లూరు ఆగష్టు 01(జనం సాక్షి)**


కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల రఘునాథ గూడెం గ్రామాలకు శనివారం విద్యుత్తు లైన్లో మార్పిడి మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయటం జరిగిందని కల్లూరు విద్యుత్ శాఖ అధికారి ఏ వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రుపట్ల గ్రామం వద్ద ఖమ్మం నుండి దేవరపల్లి వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి వంతెనను దాటుతన్న టవర్ లైన్ల మార్పిడి పని జరుగుతున్న సందర్భంగా, అట్టి టవర్ లైన్ల పనులకు అడ్డుగా యున్న 11 కెవి లైన్ల (11 కెవి చంద్రుపట్ల ఫీడర్) కు ఉదయం గం.07.00ని. నుండి రాత్రి గం.07.00ని.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అదేవిధంగా రఘునాథగూడెం గ్రామమునకు గృహ , వ్యవసాయ విద్యుత్ పూర్తిగాను, చంద్రుపట్ల గ్రామమునకు వ్యవసాయ విద్యుత్ మాత్రము సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ వెంకట్ పేర్కొన్నారు.వ్యవసాయ విద్యుత్ త్రీఫేజు సప్లై శనివారం రాత్రి గం.09.00 ని. నుండి సరఫరా చేయబడుతుందని తెలిపారు. అన్ని కాటగిరీల విద్యుత్ వినియోగదారులు పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించగలరని కల్లూరు విద్యుత్ శాఖ తరపున విజ్ఞప్తిచేశారు.



## ఎంఆర్‌పి ధరలకు ఎరువులు విక్రయించాలి

**రైతులకు అవసరమైన యూరియాను అందించాలి**

**టాస్కాబ్ డి జి ఎం పద్మిని, సీనియర్ మేనేజర్ రామంజి రెడ్డి**

**వేములపల్లి, ఆగస్టు 01 ( జనంసాక్షి):**
ప్రాథమిక వ్యవసాయసహకార సంఘంలో రైతులకువిక్రయించే ఎరువులువిత్తనాలను ప్రభుత్వం నిర్వహించిన ఎం ఆర్ పి ధరలకు మాత్రమే విక్రయించి వానాకాలం సీజన్ లో రైతులకు అవసరమైన యూరియాను అందు బాటు లో ఉంచి అందించాలని టాస్కాబ్ డి జి ఎం పద్మిని, సీనియర్ మేనేజర్ రామంజి రెడ్డి,లు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలోని ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాం ను టాస్కాబ్ డి జి ఎం పద్మిని, సీనియర్ మేనేజర్ రామంజి రెడ్డి, మేనేజర్ భానుబాబు,నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు హెడ్ ఆఫీస్ ప్రతినిధి ఎం శ్రీనివాస్, మిర్యాలగూడ బ్రాంచ్ మేనేజర్ కే అలివేలు, బృందం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు విక్రయించిన ఎరువులు విత్తనాలు, నిలువ ఇతర రికార్డులను పరిశీలించారు. అనంతరం సహకార సంఘం గోదాంలోని ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వానకాలం సీజన్ లో రైతుల డిమాండ్ కు సరిపడా యూరియాను దిగుమతి చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకే రైతులకు అందించాలన్నారు. ఎరువుల విక్రయాలను ఈపాస్ విధానం ద్వారా మాత్రమే విక్రయించాలని వ్యవసాయ వినియోగానికి మాత్రమే యూరియాను విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి నరేష్, తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమస్యలపై గిరిజన సంఘం అందోళన

### రక్షణ గోడ లేక అసాంఘిక పనులు

**కారేపల్లి, అగష్టు01(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలపై శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట అందోళన చేశారు. పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం పాఠశాలకు రక్షణ గోడ లేకపోవటంతో పాఠశాల అవరణం అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో టీవీ వంటి ఖరీదైన వస్తువులు మాయమవుతున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రుళ్లు చీకటి రాజ్యం ఏలుతుందన్నారు. నాల్గు దశాబ్ధాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల తరగతి గదులు శిధిలావస్ధలు ఉన్నాయని వాటిని పునర్మీనం చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో విద్య, వైద్యం పట్ల పాలకులు చూపుతున్న వివక్షతను ఈ పాఠశాలే నిదర్శమన్నారు. తక్షణమే పాఠశాలకు రక్షణ గోడ నిర్మించాలని, తరగతి గదుల నిర్మాణం చేయాలని, సెక్యూర్టీ గార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమస్యలపై కలెక్టర్, డీఈవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం సోషల్ మీడియ కన్వీనర్ దారావత్ వినోద్‌కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు ధారావత్ రవికుమార్, భూక్య మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## కక్కిరేణి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**అడ్మిషన్లు పెంచినందుకు ఉపాధ్యాయులను అభినందించిన డీఈవో**

**ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవాలి:డీఈవో కె.సత్యనారాయణ**

**రామన్నపేట, ఆగస్టు 1 (జనంసాక్షి):**
మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి కె.సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థులను వివిధ ప్రశ్నలను అడుగుతూ వెంటనే విద్యార్థుల నుంచి వచ్చిన ప్రతీ స్పందనలకు ఇంటరాక్ట్ అయి పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల పరిరక్షణ , అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. అనంతరం స్టాప్ మీటింగ్ నిర్వహించి పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్స్ పెంచినందుకు, సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్ జి,ఉపాధ్యాయులు పి.గోపాల్ రెడ్డి , కె .కృష్ణ లను అభినందించి తగిన సలహాలు ఇవ్వడం జరిగిందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ తెలిపారు.

## ఏపీఎంను సన్మానించిన మహిళ సంఘాలు

### సమిష్టిగా మహిళాభివృద్ధికి కృషి చేద్దాం - ఏపీఎం

**కారేపల్లి, అగష్టు 01(జనంసాక్షి) :**



కారేపల్లి ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లును ఐకేపీ సిబ్బంది, మహిళ సంఘాలు శుక్రవారం ఘనంగా సన్మానించాయి. ఇప్పటి వరకు కారేపల్లి మండలానికి ఇంచార్జీ ఏపీఎంగా పని చేసిన పిడమర్తి వెంకటేశ్వర్లు ను రెగ్యూలర్ ఏపీఎంగా ఉత్తర్వులు రావటంతో ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తుందన్నారు. దానిని సద్వినియోగ చేసుకోవటం ద్వారా మహిళాభివృద్ధికి సమిష్టిగా పని చేద్దామన్నారు. తనపై మహిళా సంఘాలు, ఐకేపీ సిబ్బంది ఉంచిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు బీ.చైతన్య, తుమ్మలపల్లి అనిల్, పగడాల పుష్ప, గౌసియా, సొందు, గ్రామదీపికలు కుర్ర శ్రీను, భూక్యా రాంబాబు, మాలోత్ బాలు, నూకల సతీష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల పక్షపాతి కాచం కృష్ణమూర్తి

### కారేపల్లిలో కాచం 19వర్ధంతి

**కారేపల్లి, అగష్టు01 (జనంసాక్షి) :**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరజీవి కాచం కఅష్ణమూర్తిగారు 19వ వర్ధంతి శుక్రవారం కారేపల్లిలోని భాగం రామ నరసయ్య భవన్ లో ఘనంగా నిర్వహించారు. కాచం కృష్ణమూర్తి చిత్రపటానికి వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు ఆర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లా డుతూ పీడిత ప్రజల పక్షపాతిగా జమీందారు, జాగిర్దారు, భూస్వామా పెత్తందారులకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి ఎదురొడ్డి పోరాడార న్నారు. కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల అమలుకై శ్రామిక ప్రజలను కూడగట్టి ప్రజా పోరా టాలు నిర్వహించి కఅష్ణమూర్తి గారి ఆశయ సాధన కఅషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు వజ్జా రామారావు, సిఐటియు కన్వీనర్ కే.నరేంద్ర, నాయకులు నాగేశ్వరరావు, కేలోతత్ రవి, రాంబాబు, వీరయ్య శివ వెంకటేశ్వర్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంతోషి మాత దేవాలయంలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలతో అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు.అమ్మవారికి వడిబియ్యం పోశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ వైభవలక్ష్మి వ్రతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురలీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ , నరేంద్రుని విద్యాసాగర్ రావు,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, సోమ శ్రీశైలం,బేలిదే అశోక్ ,పబ్బా ప్రకాశరావు , తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బాలచంద్రుడు, బ్రాహ్మణపల్లి శివప్రసాద్ , దేవరశెట్టి సోమయ్య, నూకా రవి శంకర్, బ్రాహ్మణపల్లి నాగమణి,కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ, పాటి వనజ, నూక భవాని రాణి,తరంగిణి,శివ పార్వతి దేవాలయ అర్చకులు వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**మునగాల, ఆగస్టు 1(జనంసాక్షి):**
మండల పరిధిలోని సాగర్ హెడ్ రెగ్యులేటర్ వద్ద గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడెం మండలం తక్కెలపాడు గ్రామానికి చెందిన చౌగాని శంకర్, రాకేష్ అనే వ్యక్తులు గత నెల 30వ తారీఖున తక్కెళ్ళపాడు తండా వద్దా సాగర్ ఎడమ కాలువలో స్థానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు ఇద్దరూ కాలువలో కొట్టుకు పోతుండగా స్థానికులు రాకేష్ అనే యువకుడిని కాపాడారు. చౌగోని శంకర్ గల్లంతయాడు ఆతని కోసం బంధువులు గత రెండు రోజులుగా గాలింపు చేపట్టారు. శుక్రవారం ఉదయం మండల కేంద్ర లోని సాగర్ హెడ్ రెగ్యులేటర్ గేట్ల వద్ద తేలియాడడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకొని స్థానికుల సహాయంతో శవాన్ని వెలికి తీసి బంధువులకు అప్పగించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు

**మునగాల, ఆగస్టు 1(జనంసాక్షి):**
మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన పాలమాకుల సోమయ్య (45) తన భార్య ధనలక్ష్మి లు కోడిగుడ్ల వ్యాపారం చేస్తున్నారు.. శుక్రవారం ఉదయం తమ ఆటోలో కోడిగుడ్లు లోడ్ చేసుకొని రామాపురం వస్తుండగా, మార్గమధ్యలో ఆకుపాముల జియో పెట్రోల్ బంకు వద్దకు రాగానే హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న టాటా ఏసీ డ్రైవర్ వంశీ తన వాహనాన్ని అతివేగంగా ఆజాగ్రత్తగా నడపడంతో ఆటోను ఢీకొట్టడంతో, ఈ ప్రమాదంలో పాలమాకుల సోమయ్య, ధనలక్ష్మి లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటినా అంబులెన్స్ లో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమయ్య (45) మృతి చెందాడు. తీవ్ర గాయాలైన ధనలక్ష్మి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుమారుడు పాలమాకుల కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

